చైనాలో ఉన్నత విద్యాభివృద్ధి

శాస్త్రీయ పరిశోధనలకు కేంద్రాలుగా విద్యాసంస్థల నిర్మాణం

(గతసంచిక తరువాయి)

బోధనా పద్ధతులలో సంస్కరణలు ఆచరణలోకి తీసుకురాబడ్డాయి. బోధనా పద్ధతులలో సంస్కరణలంటే మాస్టారు ముఖ్యంగా బోధనా పరికరాలకు యూనిట్‌గా ఒక శాఖను నెలకొల్పడం. తర్ఫీదులో విభిన్న ఆశయాలుల ఆశాక్రింద విభిన్న ప్రత్యేక రంగాలను నెలకొల్పడం. ప్రత్యేకరంగాలకు బోధనా పథకాలను తయారుచేయడం ప్రత్యేక రంగాలన్నిటికీ రాజకీయ శిక్షణ తప్పనిసరి. తర్ఫీదు చేయబడవలసిన వారి కనీస అవసరాలు బోధనా పథకంలో రూపొందించబడ్డాయి ఈ పథకాన్ని వివిధ స్కూళ్ళలో అనుసరించేటప్పుడు, పరిస్థితులనుబట్టి మార్చడానికి అవకాశం కల్పింపబడింది. ఒక పాఠ్యక్రమం లేక దానికి సంబంధించిన అనేక పాఠ్యక్రమాలకు చెందిన ఉపాధ్యాయులు, బోధన పరిశోధనకై జట్లుగా ఏర్పడతారు దీనివలన ఉపాధ్యాయుల సమిష్టిగా పనిచేయడానికి వీలవుతుంది ఈజట్లు బోధన-పరిశోధనకు ప్రధాన సంఘాలుగా ఉంటాయి. ఉపాధ్యాయులు బోధనలో కొత్త పద్ధతులను అవలంబిస్తేచుతున్నారు. పూర్వం బోధించడం అంటే లెక్చర్స్ ఇవ్వడమే ప్రధానంగా ఉండేది ఇప్పుడు అలాంటి గోష్ఠులు (సెమినార్స్), క్లాసుపరీక్షలు, లేబొరేటరీ వర్క్, ఫీల్డ్ వర్క్, టూర్ పరీక్షలు, ఫీనిస్ల ద్వారా ఉత్తీర్ణులను చేయడం, మొదలైనవి ఉన్నాయి అన్నిటికన్నా ఫీల్డువర్క్ చాలా ముఖ్యమైన విధానాలలో ఒకటి సిద్ధాంతాన్ని ఆచరణతో మేళవించడానికి ఇది ముఖ్యం. గత మూడేళ్లలో ఇది విస్తారంగా ఆచరణలోకి వచ్చింది. ఫ్యాక్టరీలు, గనులు, ఇతర పారిశ్రామిక సంస్థల పూర్తి సహకారంతో ప్రభుత్వపు ఏకీకృత సంఘ ఆధ్వర్యాన గత మూడేండ్లలో ఇది విరివిగా అమలుపరచబడింది. 1954 లో 18,000 మంది యూనివర్సిటీ, కాలేజీ విద్యార్థులు ఫీల్డు ట్రిప్పులలో పాల్గొన్నారు. అందులో 49000 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు. 1955 లో ఈ సంఖ్య 95000 మందికి పెరిగింది. ఇందులో 67,000 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు. 1956 లెక్కలనుబట్టి 23 047 మంది ఇంజనీరింగ్ విద్యార్థులలో 14,962 మంది పట్టాలు పొందారు. ప్రకృతి శాస్త్ర విద్యార్థులు 3978 మందిలో 1669 మంది థీసిస్ లు వ్రాసి పట్టాలు పొందారు. సిద్ధాంతం ఆచరణ మేళవించడం, ఉపాధ్యాయుని బోధన - సహాయాలను విద్యార్థి స్వతంత్ర సృష్టి పాటవాలతో మేళవించడం, శాస్త్రీయ సాంకేతిక విద్యతో రాజకీయ సిద్ధాంత విద్యను మేళవించడం; ఈ మూడూ బోధనాపద్ధతిలో, బోధనా సంస్కరణలలో వచ్చిన ప్రధానమైన సూత్రాలు.

బోధనకు, ఉత్పత్తికల సంబంధాన్ని నిర్లక్షిస్తూ ప్రభుత్వం ఇటీవల ఒక విధానాన్ని రూపొందించింది ఈ విధానం క్రింద మరిన్ని విద్యా సంస్కరణలు ప్రారంభమయ్యాయి. కాయకష్టం చేయాలనీ, ఉత్పత్తిలో పాల్గొనాలనీ, పాడుపుగానూ శ్రమపడి, సంస్థలను నిర్వహించాలనీ ఒకఉద్యమాన్ని ఈ ఉన్నత విద్యాసంస్థలలో లేవదీశారు. దీని ఉద్దేశ్యం సిద్ధాంతానికీ కార్యాచరణకూ, బోధనకూ ఉత్పత్తికీ, బుద్ధిజీవుల కృషికీ కాయకష్టానికీ, మేధావులకూ కార్మికవర్గానికీ, సంబంధం ఏర్పడడం. తద్వారా బోధనాస్థాయిని, శాస్త్రీయ పరిశోధనా స్థాయిని పెంచడం. ఆవిధంగా మేధావులలో సిద్ధాంత రీత్యా మార్పు తేవడం. బోధనా సంస్కరణలలో సోవియట్ అనుభవం మాకు చాలా బహుమతి చేసింది. ఇతరదేశాల అనుభవంకూడా, మాకు ఉపయోగకరంగా ఉంటే దానిని స్వీకరించుతాం.

6. శాస్త్రీయ పరిశోధన: మా విశ్వవిద్యాలయాలు, కాలేజీలు ప్రత్యేక నిపుణులకు తర్ఫీదు నిచ్చే సంస్థలు మాత్రమేగాదు. శాస్త్రీయ పరిశోధనలు కొనసాగించే వారికి తర్ఫీదును ఇచ్చే సంస్థలు కూడా తర్ఫీదు, పరిశోధన, పరస్పర సన్నిహిత సంబంధం కల్గియున్నాయి. ఉన్నత విద్యాసంస్థల కర్తవ్యాలలో ఆ రెండూ ప్రధానమయినవి. అందు అనుమతించబడింది. ఉన్నత తరగతులలో, కొన్ని పాఠ్యక్రమాలు, లేదా విభిన్న సిద్ధాంతాలపై ప్రత్యేక ఉపన్యాసాలు అనుమతించబడ్డాయి ఉదాహరణకు, కొన్ని యూనివర్సిటీలలో తత్వశాస్త్రం, సామాజిక శాస్త్ర శాఖలలో, కొన్ని సాధ్యమైన మానవులలో బూర్జువాతత్వశాస్త్రం, సామాజికశాస్త్రాలకు సంబంధించిన పాఠ్యక్రమాలను ఎన్నుకోవచ్చు.

"విభిన్న ఆలోచనా ధోరణులను మనకివ్వండి" అనే విధానం బోధనలో మరో ప్రధాన పెట్టడంలోని ఉద్దేశ్యం ఉపాధ్యాయులు ఎక్కువ స్వజనాశక్తిని ప్రదర్శించడానికీ, బోధన, పరిశోధన వివరాలలో పరిపుష్టిని పొందడానికే దానివలన విద్యార్థులు స్వతంత్ర ఆలోచనాశక్తిని పెంపొందించుకొని, నిజమేదో, అబద్ధమేదో గ్రహించగల్గుతారు. అందుచేత ఈ విధానాన్ని అమలు పరచినందున, బోధనాశక్తివారు అభివృద్ధి చెందుతుంది.

2

1957 - 58 లో (కాలేజీలు తెరచి, మూసివేసే లోపున అనగా ఒక సంవత్సరంలో) 229 ఉన్నత విద్యాసంస్థలున్నాయి. 1949-57 మధ్య 444,000 మంది విద్యార్థులు, 70 018 మంది ఉపాధ్యాయులు, 3,58,000 గ్రాడ్యుయేట్సు ఈ ఉన్నత విద్యాసంస్థలలో ఉన్నారు.

సోషలిస్టు నిర్మాణానికి అవసరమైన వ్యక్తుల తర్ఫీదుకు చైనా ప్రజా ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహించినందూ, ఉన్నత విద్యాసంస్థలు గత కొద్ది సంవత్సరాలలో చాలా అభివృద్ధి సాధించాయి.

జాతీయ ఆర్థిక సంపత్తి ప్లాను ప్రకారం, రాను నిమ్మత్తిలో అభివృద్ధి చెందడానికై, పారిశ్రామిక సంస్థలు, యూనివర్సిటీలప్రత్యేక శాస్త్రశాఖలు, ఉన్నత విద్యలో కేంద్రస్థానం వహించాయి. ఉపాధ్యాయుల ట్రయినింగ్ సంస్థలు, వ్యవసాయం, అటవీశాస్త్రం, ప్రజారోగ్య సంస్థలుకూడా తగు విధంగా అభివృద్ధి చెందాయి. 1957-58 లో (ఒక్క సంవత్సరంలో) 229 ఉన్నత విద్యాసంస్థలున్నాయి. వీటిలో 16 యూనివర్సిటీలు, 44 ఇంజనీరింగ్ విద్యా సంస్థలు, 28 వ్యవసాయ సంస్థలు, 3 అటవీ శాస్త్ర సంస్థలు, 57 మెడికల్ కాలేజీలు, 87 మెడికల్ కాలేజీలు, 5 ఆర్థిక ద్రవ్యశాస్త్ర సంస్థలు, 5 రాజకీయ న్యాయశాస్త్రసంస్థలు, 8 భాషా సంస్థలు, 6 వ్యాయామ విధాన సంస్థలు, 17 లలిత కళాసంస్థలు, 3 ఇతర సంస్థలు ఉన్నాయి. పరిశోధన చేసే విద్యార్థులలో సహా విద్యార్థుల సంఖ్య 444,000 కొమిక్‌టాంగ్ పరిపాలనలో విద్యార్థుల సంఖ్య అత్యధికంగా ఉన్న సంవత్సరం 1947 కంటె ఇది 187 శాతం ఎక్కువ వీరిలో 163,000 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు. 1947 కంటే ఈ సంఖ్య దాదాపు ఆరురెట్లు (5.9)

వివిధశాఖల విద్యార్థుల నిష్పత్తిలో కూడా చాలామార్పు కన్పించుతూంది. 1947 లో సుమారు 17 శాతానికి కొద్దిగా ఎక్కువఉన్న ఇంజనీరింగ్ విద్యార్థులు 1957-58 సంవత్సరంలో 86.95 శాతానికి హెచ్చారు. అదే కాలంలో మామూలు విద్యార్థులు 13.47 నుండి 26.02 శాతానికి హెచ్చారు. మెడికల్ విద్యార్థుల 7.56 శాతం నుండి 11.13 శాతానికి హెచ్చారు.

1949 నుండి 1957 వరకు అనగా 8 ఏండ్లలో 3,58,000 గ్రాడ్యుయేట్లున్నారు. 1912 నుండి 1947 వరకు అంటే స్వాతంత్ర్యానికి పూర్వపు 36 ఏండ్లలోను మొత్తం 210,800 గ్రాడ్యుయేట్లు మాత్రమే పూర్వపు 86 ఏండ్లకన్న గత ఎనిమిదేండ్లలో 170 శాతం వీరిసంఖ్య హెచ్చు

విద్యార్థులు,విద్యార్థులు నిష్పత్తిలో కూడా మార్పు చాలా వచ్చింది. స్వతంత్రానికి ముందు 1947 లో విద్యార్థినులు 17 శాతం ఉండేవారు 1957 - 58 సంవత్సరంలో 28 శాతం ఉన్నారు. వివిధ శాఖలలో విద్యార్థినుల సంఖ్య 100 కి ఈ క్రింది విధంగా వుంది: వైద్యం 40.2, వ్యవసాయం 28 8, లలిత కళలు 25, సాహిత్యశాస్త్రం 18 7, ఇంజనీరింగ్ 8.

ఉపాధ్యాయుల సంఖ్య కూడా చాలా హెచ్చింది 1957-58 సంవత్సరంలో 70,018 మంది ఉపాధ్యాయులున్నారు. 1947 లో 16,940 మాత్రమేఉండేవారు ఇందులో 4615 మంది అంటే 6 59 శాతం ప్రొఫెసర్లు; 8453 మంది అంటే 4 93 శాతం అసోసియేట్ ప్రొఫెసర్లు; 17,464 అంటే 24,94 శాతం లెక్చరర్లు; 44,486 అంటే 63 54 శాతం అసిస్టెంట్ లెక్చరర్లు.

ప్రజా ప్రభుత్వం పెద్ద ఆర్థిక సహాయాన్ని, వ్యక్తులూ యిచ్చి సహాయపడకపోతే, ఇలాంటి సర్వతోముఖాభివృద్ధి సాధ్యమయ్యేదికాదు ఉదాహరణకు, 1949 నుండి 1957 వ సంవత్సరాలాంతవరకు నిర్మింపబడిన భవనాలవిస్తీర్ణం (ఫ్లోర్ స్పేస్) 10,850,000 చదరపు మీటర్లకు పైగా వుంది ఇది 1948 కు పూర్వపు 50 ఏండ్లలో బాగా నిర్మాణము జరిగిన ఏ సంవత్సరం కన్నా కూడా 7,150,000 చదరపు మీటర్లు ఎక్కువ 1948 కి పూర్వం నిర్మాణము ఉన్నత్తస్థాయిలో ఉన్న సంవత్సరం 37 లక్షల చదరపు మీటర్లుమాత్రమే ఉండేది

1952-57 మధ్య ఆ రేండ్లలో ఉన్నతవిద్యకు 284 కోట్ల 'యువాన్లు' కేటాయించబడ్డాయి.1923-48 మధ్య 19 ఏండ్లలోను కేటాయించబడిన మొత్తం 58 కోట్లయువాన్లు (కొమిక్‌టాంగ్ ప్రభుత్వ కాలెన్సీలో 25,000 కోట్ల యువాన్లు) [కొమిక్‌టాంగ్ ప్రభుత్వ కాలంలో నోట్లముద్రణం వలన కరెన్సీకి విలువ చాలా తగ్గింది - అనువాదకుడు] పోల్చిచూస్తే, స్వతంత్రానికి పూర్వపున్న ఉన్నత విద్యకు సాలీనాఖర్చు 15 5 రెట్లుపుంది ఇపుడు.

3

చైనాలో ఉన్నత విద్య చాలా అభివృద్ధి చెందింది. గత కాలంలో శాస్త్రీయ - విజ్ఞానరంగ పురోగతి బలహీనంగా వుండటంవల్ల, ఇప్పుడు వాటిని ఒకేసారి సంస్కరించడం అభివృద్ధి చేయడం కష్టతరయింది. అందుచే కొన్ని లోపాలు, తప్పులు తప్పనిసరి అయ్యాయి. ఇక కొన్ని ముఖ్య సమస్యలను గురించి క్లుప్తంగా వివరించుతాను.

1. మా ఉన్నత విద్య ఇంకా అంతగా మేలుతరకంగా లేదు. గత కొద్ది సంవత్సరాలలో త్వరితగతిని అభివృద్ధి జరగడంతోపాటు, అణ్యమైన సమస్యకన్నా, సంఖ్యాబలంవైపు మొగ్గుచూపే ధోరణి కొట్టిలా పొడచూపింది. ఇక విద్యార్థుల నిష్పత్తి విషయంలో ప్రజలకు హృదయపూర్వకంగా సేవచేయాలనే దృక్పథం అందరి విద్యార్థులకు అక్కరలేదు, కొందరికి మాత్రమే అర్థమైంది. ఇక అధ్యయనం విషయం. కామ సిద్ధాంత పరిజ్ఞానంతో స్వతంత్రంగా ఆచరణాత్మక సమస్యలను పరిష్కరించలేకపోతున్నారు వారి ప్రధాన సిద్ధాంత పరిజ్ఞానంకూడా అసమగ్రమైనదే. వారి ఆరోగ్య విషయంలో కూడాఇంకా వారు అభివృద్ధి చేసుకోవలసివుంది.

ఉన్నత విద్య చాలా అభివృద్ధి చేయడానికి, ప్రస్తుతం, విద్యామంత్రిత్వ శాఖ, విద్యాకేంద్రాలంతా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రాజకీయ సిద్ధాంత విషయాలకు ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నారు. మార్క్సిజం - లెనినిజంను విద్యార్థులు అర్థం చేసుకొనే శక్తిని పెంపొందించుకోడానికి ఇది కొనసాగించబడుతూంది. ఇంతే కాక సమకాలీన ఘటనలను, ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయడం, విప్లవ సంప్రదాయాన్ని అధ్యయనం చేయడం, వివిధ రకాలయిన ఇతర కార్యక్రమాలు, ఉపాధ్యాయుల మార్గదర్శక వచనాలు, చేష్టలు-ఇవన్నీ విద్యార్థులలో కొత్త ప్రపంచ దృష్టిని కల్గించడానికి, కొత్త నైతిక గుణాలు అలవరచడానికి, సోషలిస్టు సిద్ధాంతం అలవరచడానికి, కష్టపడి పనిచేసే స్వభావాన్ని కలుగజేయడానికి, కష్టాలకు లొంగిపోకుండా ధైర్యంగా నిలబడటానికి సహాయపడతాయి. బోధించుటలో కూడ స్థాయిని పెంచడం, ఇప్పుడవులలో వున్న బోధనా పథకాలను పునర్నిర్మించడం, అధ్యయనంలో విద్యార్థుల అధికభారాన్ని తగ్గించడం, బోధనా పద్ధతులను గ్రుడ్డిగా అనుసరించడం మానివేయడం, విద్యార్థుల స్వతంత్ర ఆలోచనాశక్తికి నష్టకరమయే విధంగా అధ్యాపకులు ఎక్కువ సహకారం చేసే పద్ధతిని తగ్గించడ, ప్రధాన సిద్ధాంతజ్ఞానం మాత్రమేగాక, వారి ప్రత్యేకరంగాల విజ్ఞాన సారాంశాలను విద్యార్థులు పాఠకులట్లు అనువుగా పాఠ్యక్రమాలను ఏర్పరచడం; ఇప్పుడు చేయవలసిన కర్తవ్యం. ప్రస్తుతం ఉన్న బోధనా పథకాలను, బోధనా కార్యక్రమాలను, నిబంధనలను ఉపయోగించుకొనుటలో ఉన్నత విద్యాసంస్థలకు కొంత స్వతంత్రం ఇచ్చారు. అందువల్ల ఉన్నత విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు ఎక్కువ చొరవ తీసుకొని సృజనాత్మక శక్తిని ప్రదర్శించవచ్చు విద్యామంత్రిత్వ శాఖ ఉపాధ్యాయుల పని పరిస్థితులను, జీవన పరిస్థితులను అభివృద్ధి చేయడానికి పూనుకొంది.

2. శాస్త్రీయ పరిశోధన ఇంకా అభివృద్ధి చేయాలి. ఉన్నత విద్యాసంస్థలు ప్రత్యేక నిపుణులను తయారు చేసే విద్యాసంస్థలు మాత్రమేగాదు. శాస్త్రీయ పరిశోధన సాగించేందుకు వీలుకలుకూడా. సిద్ధాంత విషయంలో తిరిగి మాసపోయిడమనే కృషిలోను, యూనివర్సిటీల, కాలేజీల పునర్నిర్మాణంలోను, బోధనా పద్ధతులో సంస్కరణ తెచ్చుటలోనూ పూర్తిగా నిమగ్నమై యుండటంవల్ల, ఉన్నత విద్యాసంస్థల శాస్త్రీయ పరిశోధనకు తగిన శ్రద్ధ వహించలేదు. కాని అనేక సంస్కరణలు అమలుపరచినందున, అలాంటి శాస్త్రీయపరిశోధనకు చాలా మంచిపునాది ఏర్పడింది.

విజ్ఞానశాస్త్ర అభివృద్ధికై ఏర్పరచిన జాతీయ ప్రణాళిక నమోదించి, ఉన్నతవిద్యాసంస్థలలో శాస్త్రీయ పరిశోధనను అభివృద్ధి చేయడానికి ఉన్నత విద్యాసంస్థల నిర్వహణాధికారులు తమ శక్తికొలది పాటుబడుతున్నారు. ఉన్నత విద్యాసంస్థల ప్రత్యేక పరిస్థితులు, అకాడమీ ఆఫ్ సైన్సెస్, ఉత్పత్తి శాఖలతో ఆ సంస్థల కేంద్రీకృత సహకారాలూ - ఇవన్నీ దృష్టిలో వుంచుకోబడ్డాయి ఇంతేగాక, శాస్త్రీయ పరిశోధన సక్రమంగా అభివృద్ధి చెందడానికిగాను, సహాయకులను, తగిన పరికరాలను, రిఫరెన్స్ గ్రంథాలు వగైరాలను సమకూర్చుతున్నారు.

3. "సంస్థలను కష్టపడి, పొదుపుగా నిర్వహించాలి" అనే సూత్రం ఉన్నత విద్యాసంస్థల నిర్వహణలో ఎక్కువగా నొక్కిచెప్పాలి ఎక్కువ శ్రమతో, పొదుపుతో, తక్కనిర్మాణం పరికరాలనేది, కేంద్రపుర్మిర్మాణ శాఖలన్నిటికీ వర్తించుతుంది. అందుచే ఉన్నత విద్యారంగంలో కూడ దానిని ఖచ్చితంగా అమలు పరచాలి. గతంలో అనేక సంవత్సరాలు ఉన్నత విద్యను వేగంగా అభివృద్ధి పరచే అనుభవం లేకపోవడం వల్ల, ఉపాధ్యాయులు, సూచనలు, పరికరాలు, సాధనసంపత్తి ఉండటం లేదు. కొన్నిచోట్ల వృథా అవడం కూడా వుంది. మొత్తానికి వస్తువుల, వ్యక్తుల శక్తిని సరిగా, పూర్తిగా వినియోగించుకోలేదనే చెప్పాలి. వ్యక్తులకు తర్ఫీదునిచ్చే కార్యాన్యమైన స్థాయికి భంగకరం కాకుండా చూడాలనీ, ఉపాధ్యాయుల శక్తినికూడా పూర్తిగా ఉపయోగించుకోవాలి; సూచనలు, పరికరాలను, బాగా పొదుపుగా వినియోగించుకోవాలి; భవన నిర్మాణ ద్రవ్యాన్ని జాగ్రత్తగా వాడుకోవాలి, కాయకష్టం చేయాలనీ, ఉత్పత్తిలో పాల్గొనాలనీ, కష్టపడి పొదుపుతో సంస్థలను నిర్వహించాలనీ, ఉన్నత విద్యాసంస్థలలో ఇటీవల సర్వతోముఖంగా సాగించిన ఉద్యమం, పైన చెప్పిన సూత్రాన్ని ఆచరణలో పెట్టడానికి మంచి పునాదిని వేస్తుంది.

4. పరిపాలనా విధానం అభివృద్ధి చెందాలి. కొత్త నిబంధన లేర్పరచాలి. పాత వాటిని సవరించాలి. ఉన్నత విద్యలో సంస్కరణ, తీవ్ర అభివృద్ధి మూలకంగా, ప్రతిశాఖలకు నిర్వహణలోను తీవ్రమైన మార్పులు రావడమేగాక మొత్తం ఉన్నత విద్యా విధానంలోనే తీవ్రమైన మార్పులు వచ్చాయి.

విద్యామంత్రిత్వశాఖకూ, రాష్ట్ర ప్రాంతీయ అధికారులకూ, ఉత్పత్తి శాఖలకూ మధ్య, యూనివర్సిటీల విద్యాసంస్థల నాయకత్వ విషయంలో పనివిభజనవుంది. ముఖ్యంగా దీని చెప్పాలంటే, మేనేజ్‌మెంటు విధానం స్పష్టమే. కాని అధికారం, బాధ్యతల విషయంలో ఇంకా కొన్ని సమస్యలున్నాయి. నిబంధనలలో సమగ్రత, ఖచ్చితధోరణి లేకపోవడం వల్ల, నిరంకుశాధికారానికీ, బాధ్యతలను ఇతరులపై నెట్టడానికీ దారితీస్తుంది. ఈ లోపాలను అతిక్రమించడానికి ప్రభుత్వం, మా జాతీయ నిర్మాణం ఉన్నత విద్యల అవసరాలకు తగినట్లుగా, ఉన్నత విద్యా పరిపాలనా విధానాన్ని అభివృద్ధి చేయడానికి ఆలోచించుతోంది. ఇకనుండి, విద్యామంత్రిత్వశాఖ ఏకీకృత నాయకత్వపు ఉన్నత విద్యాసంస్థలో ఎక్కువభాగం రాష్ట్ర, మునిసిపల్ అధికారుల యాజమాన్యంక్రింద ఉంచబడతాయి. దానివలన ఉన్నత విద్యాసంస్థల పరిపాలనా దక్షత, రాజకీయ సిద్ధాంత నాయకత్వం బలపడుతుంది. సోవియట్ యూనియన్‌లోని తదితర దేశాలలోని ఉపయోగకరమైన అనుభవాన్ని మా దేశంలో సమగ్ర నూతన ఉన్నత విద్యావిధానం ఏర్పరచేందుకు ఉపయోగించుకుంటాం.

[వేచి చూడండి - (ఆగస్టు 25) నుండి]

విశాలాంధ్ర

ప్రధానిక:

తారక మంత్రం!

శ్రీ "కవులూరి"

"ఎవరు నువ్వు?"

"నన్ను పిలవడంలా, ఒక మనిషివి."

"ఎందుకు వచ్చావ్?"

"ఒక సంగతి అడగడానికి"

"ఏమిట్రా పెద్ద ఆఫీసర్‌లా దడాయిస్తావ్?— ఎవరో చెప్పు"

"ఇందాకానే చెప్పానుగా మనిషివని."

"కాదు. ముమ్మాటికి నువ్వు మనిషివి కాదు. నువ్వు పచ్చిదొంగవి."

"దొంగను కాదు. దొరను తెలిసిందా" అని తుపుంతట్టి చెప్పాడు.

"దొర అనే పదం పలుపుకూడా తీస్తావెందుకురా? కొంగవు కాకపోతే అర్థరాత్రి ఎందుకొచ్చావ్?"

"అపరం కేతీసేరా మీరు. నేను కష్టించి కడుపునింపుకునే నిజాయితీ పుట్టి"

"ఏమంటున్నావురా, బద్మాష్?" అని ఉరిమాడు.

"ఉన్న మాటన్నాను - అన్యాయంగా, అక్రమంగా లాభాలార్జించడమేకాక, లాభంలో కట్టవలసిన పన్ను ఎగవేసేవాడవు నువ్వుదొంగవు కావూ?— చెప్పు?"

"అది [illegible] యిష్టం - అధికారం మాది. మామాట ప్రజలమాట అడగడానికి నువ్వెవడవ్?"

"ఏ? నేనా ప్రజనే - నామీద పెత్తనముంటే చేలాయిస్తావుగాని, నేనడగడానికి హక్కులేదే? నేను, మీ అందరి సుఖంకోసం సుఖం ఎడల బాధ్యతగా ప్రవర్తించాలిగాని నేనెలా బ్రతుకాలో, నేనెలా బ్రతుకుతున్నానో అన్న విషయం మీరూ, సుఖం పట్టించుకోరే?"

ప్రశ్నల ఘాటుగానే ఉన్నయ్. ప్రశ్నలో నిజం లేకపోలేదని అతని బుద్ధి చురుకు తోలించింది. పీడెవడో విషయాలు తెలిసినవాడయి యుంటాడు. అందుకు సందేహం లేదు. లేకపోతే ఇన్ని ప్రశ్నలు రావు.

"అందరికీ సమానావకాశాలు! చదువులో. తెలివి సంపాయించుకో. ఆపైన ఉద్యోగం సంపాదించుకో." అన్నాడతడు.

"తిండికాటి తిఖానాలేకుంగాని, చదువులోవాలట చదువులోకడం- నీకేం కడుపునిండినవాడవు. ఎన్ని కబుర్లయినా చెప్తావ్."

"పుట్టినవాళ్ళు, పుట్టేవాళ్ళు, మేం పుట్టమంటే పుడుతున్నారా, వీళ్ళందరికీ సమాధానం చెప్పడానికి? పో! కష్టపడు! చదువులో. పెద్దవాడివి కా. ఎవడొద్దన్నాడు. అందరికీ సమానావకాశాలు."

"వద్దే అనేమాటా? కష్టపడటానికి సిద్ధమే- పని లేకనే యేడ్చేది. ఆ పని గ్యారంటీ యుందుకోవ్వలేరూ అనే అడిగేది? నీకుమాత్రం, ఆస్థి రక్షణ, ప్రాణరక్షణ, మానరక్షణ, ఆరక్షణ, యీ రక్షణ ఎన్నున్నా చాలవుగాని మాకు కనీస ప్రాథమిక హక్కులెందుకవ్వవ్? బాధ్యతలు తిట్టరు పెత్తనమీద పెదతారేం?...మాకూ నోరుంది."

"ఏం మాట్లాడుతావ్ తడతడుమాత్రం?...మీకతావి కనీసం కాగితం మీద వ్రాసి వున్నాయ్. అతడడిగింది కనుపించదు .. శ్రద్ధగా వెతికాడు ... టేబిల్స్ తిరగేశాడు... ఆ సంగతి దొరకలేదు. సంభాషణ మార్చాలని ప్రయత్నించి "ఇంతకూ, ఎందుకు వచ్చావో చెప్పావుకాదు." అని బుజ్జగిస్తూ అడిగాడు.

"చెప్పానుగా ... ఏ మైనా చెవుడా?" అని గద్దించి రెండో వ్యక్తి అడిగాడు.

ఇంతలో 'దారిద్ర్యంపై యుద్ధం' అన్న మాటలు అతని చెవుల్లో గింగురుమన్నయ్.

అతనికి మెరుపువచ్చింది. అతడే గోవిందయ్య - పామరుడు. కలత్రంతోలేని, స్వేచ్ఛజీవి. గదిలో విద్యాదీపం తడిప్యమానంగా వెలిగింది. గది అంతా అలుముకొనుంది. కళ్లు ఒకసారి నలుమూలకొని, విప్పారి చూచాడు...ఏమీ కన్పించలే? ... రెండోవ్యక్తి పారిపోయాడా? ... అడేమీలేదు...ఇనప్పెట్టె తద్దకువెళ్ళి చూశాడు. పెట్టెలోపలనుండి "నేను భద్రంగా ఉన్నాను"అని "లక్ష్మి" చెప్పింది. ఒకవేళ ఎవరైనా ఆఫీసరేమోనని భయపడి, ఎక్కాంటూ పుస్తకాల తద్దకు వెళ్ళి చూచుకున్నాడు. అవి భద్రంగానే ఉన్నాయ్...మనస్సు శాంతించింది. ఇంతకూ, నిద్రలో గందరగోళానికి 'దారిద్ర్యంతో యుద్ధం' — అన్న మాటలు కారణం - 'గాభరాపడకు. కలవారి మాటలు కనలాన్ని సృష్టించేట్టుండాలిగా. అప్పుడుగాని తిక్కగొడుగుల్లా పుట్టుకవచ్చిన అలగా జనం మనపై ఆశలు పెట్టుకోదు.' అని ఏదోవాణి అతనికి చెప్పినట్లుగా భావించి, 'చాలా బాగుంది - ప్రపంచంఅంతా సవ్యంగానే ఉంది' అనుకొని గుండెమీద చేయివేసుకొని పడుకున్నాడు.

గోవిందయ్య జట్కాలో బయలు దేరాడు ఎక్కో పనిమీద. అదపా, ఎడపా ఎవరైనా జట్కా ఎక్కితే, ఆ జట్కావాడు వారి నభివందించడం పరిపాటి. ఆ అభివందనలే నేడు గోవిందయ్యకు దక్కాయి.

"ఏకో మోబోటీవా తుండుటంవల్ల మేమిట్లా బతకగల్గుతున్నాం బాబుగారూ" అన్నాడు బండివాడు.

ఆ మాటకు గోవిందయ్య ఉబ్బితబ్బిబ్బయి పోయాడు. బండివాడి మాటలను కాదనేవారు తక్షణం అతనికి దొరకలేదుగాని, లేకపోతే సాక్ష్యాలతోసహా వాళ్లను వోడించేవాడే - ఏంలాభం? ప్రభు అనుకూలించి ఉండదు.

"ఏరా, యివ్వాళ రిక్షావాళ్ళు ఎవరూ కనబడలే?" అని ప్రశ్నించాడు గోవిందయ్య.

"ఏం చెప్పమంటావు బాబూ! - ఆ రిక్షాలో ఎక్కి మా నోటికాడ కూడు పారాట్టారుకదా."

"అవునురా పాపం" అని గోవిందయ్య తన వ్యవసాయంలో జాలినంతా ఒలకబోశాడు.

"ఈరిక్షా లాచ్చిన తరవాతండి, పాలమంది గుర్రబ్బళ్లు పడిలేశారండీ. కేవలంత్రం మా పనానికి పడి, బాడుగ దొరకపోయినా ఇట్టా ఎల్లమారు సుఖంటున్నా" అని,

(మిగతా 4వ పేజీలో)

బి. ఆర్. ఫిలింస్‌వారి 'సాధన' హిందీ చిత్రంలో వైజయంతిమాల.

అణుశక్తి సహాయంతో ప్రకృతి సూత్ర స్వరూపం

జీవకణాల నిర్మాణంపై అణుకిరణ ప్రసార ప్రభావాల పరిశోధన

(అణుశక్తి కిరణప్రసారాన్ని శాంతిశాలపు అవసరాలకు వినియోగించడానికి, సోవియట్ యూనియన్ విజ్ఞాన శాస్త్ర పరిషత్తుకు చెందిన జీవశాస్త్ర భౌతిక పరిశోధనాలయం విస్తృతంగా పరిశోధన సాగిస్తోంది. ముఖ్యంగా పూవుల దేహాలలోని జీవకణాల నిర్మాణంపైన, అణు కిరణ ప్రసారం ప్రభావం ఏ విధంగా ఉంటుందో పరిశీలించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రయోగాలద్వారా సేకరించిన వివరాలు అపారంగా ఉన్నందువల్ల, అణు కిరణ ప్రభావిత జీవ జన్మ పరిశోధనాలయం ఒకటి ప్రత్యేకంగా స్థాపించవలసిన అవసరం కలిగింది. దీనికి విజ్ఞానశాస్త్ర పరిషత్తు కిరెస్పాండింగ్ సభ్యులైన సోవియట్ శాస్త్రజ్ఞుడు నికొలాయ్ ద్యుబినిన్ అధిపత్యం వహించారు.)

మొక్కలూ, జంతువులలో మేలైన జాతులను సృష్టించే కృషి యూరత్తూ, ఇటీవలిదాకా రెండు ప్రధాన పాథశాలపై ఆధారపడి ఉంది - అది (1) జాతుల ఎంపిక, (2) జాతిసాంకర్యం. ఈ పద్ధతులను మాత్రమే ఇంతవరకూ అనుసరిస్తూ ఉన్నందువల్ల, జీవజాలంపైన ఈ కృషిప్రభావం పరిమితంగానే ఉంది. మానవుడు కోరిన తీరులో జీవజాతి పరిణామం అంతంతమాత్రంగానే ఉంది.

ఒక్కొక్కజాతీ, మందు తరాలకు అప్పగించే వారసత్వపు లక్షణాలు దాని జీవకణంలోని కేంద్రంలో నిగూఢమై ఉన్నాయని, విజ్ఞాన శాస్త్రం నిరూపించినవిషయం. అందువల్ల, ఆకేంద్రాన్ని కృత్రిమ ప్రభావానికి లోబరచి, వాటి నుంచి మందు మందు ఉద్భవించగల మొక్కల పరంపరలో వారసత్వంగా స్వీకరించే ప్రయోజన కరమైనవీ అయిన లక్షణాలను సృష్టించాలి. ఆ విధంగా కృత్రిమ ప్రభావం కలిగించడానికి పాథశాలలు కనిపెట్టాలి. వారసత్వపు విధానంలో ఉన్న నిగూఢ తత్వాన్ని తెలుసుకోడానికి ఇది ఒకమార్గం.

అణుకిరణ ప్రభావంవల్లవారసత్వ లక్షణాలు మారతాయి

మానవులూ, అనేక రకాల ఇతర జీవరాశికీ, అత్యంత ప్రమాదకరమైన, విద్యుత్కణ ప్రసారం, కొన్ని కొన్ని పరిస్థితులలో జీవకణాలపైపడినప్పుడు ఎంతో ప్రయోజనకరంగా పరిణమిస్తాయని నిరూపించబడింది. విద్యుత్కణ ప్రసారంవల్ల జీవకణాలనిర్మాణంలో లాభకరమైన మార్పులూ కలుగుతాయి. ఇందులో ముఖ్యవిషయం ఏమిటంటే, ఈ మార్పులు మందు తరాలకు వారసత్వంగా సంక్రమిస్తాయి. జీవరాశుల వారసత్వ స్వభావాలను మార్చడానికి జీవజని శాస్త్రానికి ఒక కొత్త సాధనం దొరికిందన్నమాట. అణు భౌతిక విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి చెందడం ఇటీవల అణుశక్తి ఉత్పాదక యంత్రాలలో (రియాక్టర్లలో) మహా శక్తివంతమైన ప్రసారక పాథశాలలు లభించడంతో, ఈ కొత్తపద్ధతి అమోఘంగా పని చేస్తోంది. జీవకణంపై ప్రభావం తీసుకురాబడానికి, గామాకిరణాలు, ఎక్స్‌రేలు, అతిశీఘ్రగతిలో ప్రవహించే ఎలక్ట్రాన్‌లు, ప్రోటాన్‌లు, న్యూట్రాన్‌లు, బీటాకణాలు మొదలైన అనేకరకాల విద్యుత్కణాలను వినియోగిస్తున్నారు.

జీవకణంలోని మూలకేంద్రంలోని రసాయనిక మిశ్రమ పదార్థాలను ఈ విధంగా విద్యుత్కణ ప్రసారానికి లోను చెయ్యడంద్వారా, ఆ జీవకణంలో మార్పుతెచ్చే స్వభావాలు ఏర్పడుతాయి.

అణుకిరణ ప్రభావిత జీవజని శాస్త్రంలో ప్రత్యక్ష ఫలితాలు

జీవకణంపై అణుకిరణ ప్రభావం కనిపెట్టడంతో, ప్రాణి జాతులను ఎంచడంలో కొత్త మార్గాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా మొక్కగొడుగులవంటివాటిపైనా, బాక్టీరియా వంటి (మళ్ళిన ద్రవపదార్థాలలో ఉత్పన్నమయ్యే అల్పాతి అల్ప ప్రాణి లక్షణంకల విమక్రియులవంటి) వాటిపైనా ఈ పద్ధతులు ప్రయోగించినప్పుడు ఎంతో ఉపయోగకరమైన ఫలితాలు కనపడ్డాయి. పెన్సిలైన్ అనే మొక్కగొడుగువంటి వాటిలోని, జీవకణాలపై విద్యుత్కణాలను ప్రసరింపజేసినప్పుడు, కొత్తరకాలు పుట్టాయి. వీటికి కిరణ ప్రసారతప్త పరిణత జాతులంటారు. (పెనిసిలైన్ అంటే పెనిసిలిన్ ఉత్పత్తి చెయ్యడానికి ఆధారమైన శిలీంధ్రపు జాతులకు చెందినవి) ఈ కొత్తరకం జాతులనుంచి, పూర్వపు వాటిలో కంటె కొన్ని మందుల రెట్లు పెనిసిలిన్ ఉత్పత్తి చెయ్యవచ్చు. ఈనాడు సోవియట్ యూనియన్‌లోనూ, అనేక ఇతర దేశాలలోనూ, పెనిసిలిన్ పరిశ్రమలవారు, సోవియట్ శాస్త్రజ్ఞులు కనిపెట్టిన యీ కొత్తరకం కిరణప్రసారిత పెనిసిలైన్ ఉపయోగించి పెనిసిలిన్ అధికంగా ఉత్పత్తి చేస్తున్నారు. పెనిసిలిన్ ఒక్కటే కాకుండా స్ట్రెప్టోమైసిన్; బయోమైసిన్, టెరామైసిన్ వంటి ఇతర యాంటీ-బయోటిక్ ఔషధుల

నికొలాయ్ ద్యుబినిన్

విషయంలోకూడా అమూల్యమైన కొత్త జీవకణాలను సృష్టించి, ఉత్పత్తి పెంచిస్తున్నారు. విత్తనాలపై విద్యుత్కణాలు ప్రసరింపజేస్తే, మేలైన మొక్కలు పెంచవచ్చునని కనుగొన్నారు. ధాన్యాలలో ఎక్కువ పంట ఇచ్చేవీ, పెన్నుబలం కలవీ అయిన మొక్కల్ని పెంచటానికి కూడా విత్తనాలను కిరణప్రసారానికి లోను చెయ్యవచ్చును. మేలైన టొమాటోలు పెంచవచ్చు. పువ్వుల మొక్కలూ, ఇతర రకాల మొక్కలూ కూడా రోగాలు అంటకుండా పెరిగేలా చెయ్యవచ్చును. ఇందుకోసం విత్తనాలను అణుశక్తి ఉత్పాదక యంత్రాలలో ఉంచుతారు, అప్పుడు వీటిలో ప్రవరించే న్యూట్రాన్‌లు, గామాకిరణాలు వాటిపై ప్రసరించి, విత్తనాలలోని జీవకణాలలో మూలకేంద్రం నిర్మాణం మారిపోయి, ఆకస్మికవాతావరణం మొలిచే మొక్కలకు నుంచి లక్షణాలూ, కొత్తబలమూ అందుకొస్తాయి. సోవియట్ యూనియన్‌లో మొక్కలు పెంచేవారి సహకారంతో ఈ పరిశోధనాలయంవారు కొత్త రకాల విత్తనాలను చేసి పరిశోధనలు సాగిస్తున్నారు.

కొత్తజాతి పట్టుపురుగులను ఈవిధంగా పుట్టించడంలో ఈ పరిశోధనాలయం కొంత విజయం సాధించింది. కొత్తజాతుల కోడిపెట్టలు, తేనెటీగలు పుట్టించడానికి పరిశోధనా ప్రయోగంకూడా సాగుతోంది.

అంటువ్యాధులు వ్యాపింపచేసే విషపదార్థాలలోని రహస్యం

వారసత్వంగాస్వభావాలను సంక్రమింపచేసే పదార్థాలు ఎటువంటివో కనిపెట్టడం కోసం, జీవశాస్త్ర కృషి చేస్తోంది.

అంటువ్యాధులను వ్యాపింపచేసే విషపదార్థం 'వైరస్' అనేది, అల్బుమిన్, న్యూక్లిక్ ఏసిడ్‌ల మిశ్రమం మాత్రమే అని తెలుసును. కాని, జబ్బులు వ్యాపించి నప్పుడు పుట్టే వైరస్‌కి ఈ రెండింటిలో ఏది మూలకారణం?

ఈ పరిశోధనాలయంలో యీ సమస్యను తేల్చడంకోసం అతి సూక్ష్మమైన ప్రయోగాలు జరుగుతున్నాయి. వైరస్‌లో నుంచి రసాయనికంగా పరిశుద్ధమైన న్యూక్లిక్ ఏసిడ్‌ను విడదీసి, ఆరోగ్యకరంగా వున్న జీవకణంలోకి ఎక్కించారు. ఆ జీవకణంపైన అది పుట్టుకరుపు మాదిరిగా పేరుకొని, ఆ జీవకణాన్ని జబ్బుస్థితిలోకి తెచ్చింది. దీన్నిబట్టి ఈ న్యూక్లిక్ ఏసిడ్, వారసత్వ లక్షణాలు సంక్రమింపచేసేవస్తువని తెలుస్తోంది. జీవకణంలోని మరి ఏ యితర పదార్థానికి యీ లక్షణం లేదని ప్రయోగాలవల్ల తెలిసింది.

న్యూక్లిక్ ఏసిడ్, కణాలపైన కిరణాలు ప్రసరింపచేసే, భౌతిక, రసాయనిక పరిణామాలు తీసుకువచ్చి వారసత్వ లక్షణాలను మార్చడానికి ఒక కొత్త పద్ధతిని కనిపెట్టాయి.

ఈ పరిశోధనాలయంలో చేసిన కృషిఫలితంగా, వైరస్‌లకు సంబంధించిన విజ్ఞానశాస్త్రం అభివృద్ధి చెందింది. మేలైన వారసత్వ స్వభావాల సంక్రమణలోనూ, జీవ లక్షణం నిరంతరాయమై సాగిపోయేలా చెయ్యడంలోనూ, న్యూక్లిక్ ఏసిడ్ ఎంత ప్రధానమైనదో నిరూపించ బడింది.

బల్గేరియాలో ప్రజా గ్రంథాలయాలు

బల్గేరియన్ గ్రామీణ ప్రజల సాంస్కృతిక జీవితంలోనూ, విజ్ఞానాన్ని పెంపొందచేయడంలోనూ ప్రజా గ్రంథాలయాలు ప్రముఖ పాత్రను నిర్వర్తిస్తున్నాయి. ఈ గ్రంథాలయాలు విలువైన గ్రంథాలను వేలకొద్దీ మూలమూలలకు తీసుకొనిపోతున్నాయి. ప్రజా ప్రభుత్వం స్థాపితమైన తర్వాత యీ గ్రంథాలయాలు మరింత ప్రముఖమైన పాత్రను వహింపసాగాయి. 1944 నాటికి బల్గేరియాలో 6,995 గ్రంథాలయాలు వుంటుండేవి. కాని 14 సంవత్సరాల తరువాత వాటి సంఖ్య రెట్టింపు (15,000)అయింది. వాటిలో వున్న గ్రంథాల సంఖ్య కూడా రెట్లకు పెరిగింది. 1944 నాటికి వాటిలో 3,945,000 గ్రంథాలు మాత్రమే ఉంటుండేవి. నేడు 15,836,000 గ్రంథాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం యీ గ్రంథాలయాలకు బల్గేరియన్ తదితర భాషలలో ఉన్న ఆధునిక సాహిత్య గ్రంథాలు 1,000,000 కు పైగా వస్తుంటాయి. వీటి సేకరణకొరకు ప్రభుత్వం పెద్ద మొత్తాలను బడ్జెట్‌లో కేటాయిస్తుంది.

బల్గేరియాలోని ప్రజా గ్రంథాలయాలన్నీ గ్రంథాలను చదువుకొనడానికి ఉచితంగానే యిస్తుంటాయి. తత్ఫలితంగా యీ మధ్య పాఠకుల సంఖ్య అత్యధికంగా పెరిగిపోయింది. ఉదాహరణకు 1956లో మొత్తం 22,820,000 గ్రంథాలు చదువుకోడానికి తీసుకొనబడ్డాయి. మొట్టమొదటి ప్రజా గ్రంథాలయాలు టర్కిష్ ఆధిపత్యంక్రింద ఉండగా ప్రారంభింపబడ్డాయి. వీటిని గ్రంథాలయ క్లబ్బులు, సాంస్కృతిక, విద్యాసంస్థలు స్థాపిస్తుండేవి.

గత 14 సంవత్సరాలలో గ్రంథాలయ క్లబ్బులు సాంస్కృతిక, విద్యా విషయక కేంద్రాలుగా వాటి వివిధ కార్యకలాపాలద్వారా సంఘటితమై మరింత శక్తివంతమయ్యాయి.

ఈ క్లబ్బులు 1944 నాటికి 2918 ఉండేవి. ఇప్పుడు వాటి సంఖ్య 4584 కు పెరిగింది.

ఒక్క 1956 వ సంవత్సరంలోనే యీ గ్రంథాలయ క్లబ్బులు మొత్తం 12,091980 గ్రంథాలను ప్రజలకు చదువుకోడానికి యిచ్చాయి. ప్రతి సంవత్సరం యీ గ్రంథాలయక్లబ్బులు బల్గేరియన్ గ్రంథాలవారాన్నీ, బాలలగ్రంథాల వారాన్నీ జరుపుతుంటాయి. ఇవి గ్రంథాలయాలు, పాఠకుల జీవితాల్లో ప్రముఖ సంఘటనలుగా ఉంటుంటాయి.

బల్గేరియాలో ప్రభుత్వ గ్రంథాలయాలు కూడా ఉన్నాయి. ప్రజా గ్రంథాల అభ్యున్నతికి ఇవి యెంతగానో తోడ్పడం చేస్తున్నాయి. ఇవి మొత్తం 28. అవి సోఫియాలోనివి. కొలరోవ్ ప్రభుత్వ గ్రంథాలయం, 11 జిల్లా గ్రంథాలయాలు, పెద్ద పారిశ్రామిక కేంద్రాలలో ఉన్న 11 పట్టణ గ్రంథాలయాలు.

ఈ ప్రభుత్వ గ్రంథాలయాలు ప్రజా గ్రంథాలయాలకు సహాయపడుతుంటాయి. వాటిలో ప్రత్యేకమైన "లిఫలెట్స్" గ్రంథాలు, సాంస్కృతిక శాఖలు, బాలల విభాగాలు ఉంటుంటాయి.

వీటన్నిటికీ ప్రధానమైనవి కొలరోవ్ ప్రభుత్వ గ్రంథాలయం, ఎలిక్, వెలిక్ బల్గేరియన్ బిబిలాగ్రఫికల్ సంస్థ, ప్రభుత్వ బిబిలాగ్రఫికల్ సంస్థ.

కొలరోవ్ గ్రంథాలయంలో మొత్తం 6,00,000 గ్రంథాలున్నాయి. విశిష్ట గ్రంథాలు, అపురూప గ్రంథాలవిభాగంలో దాదాపు 8,500 గ్రంథాలు ఉన్నాయి. మొట్టమొదటి బల్గేరియన్ వార్తాపత్రిక "బల్గేరియా ఈగల్" ప్రతి కూడా ఇక్కడ ఉన్నది. 1954 లో యీ గ్రంథాలయం విశాలమైన నవతరహాలో, పుస్తకాలు భద్రపర్చడానికి సౌకర్యాలు కల చక్కని భవనంలోకి మార్చబడింది.

పాఠశాలల్లోగూడా గ్రంథాలయాలు ఉన్నాయి. వాటి సంఖ్య అత్యధికం. ప్రతి పాఠశాలకు ఒక గ్రంథాలయం ఉన్నది. ఈ గ్రంథాలయాలు ఉపాధ్యాయులకు వారి బోధనా కార్యకలాపాల్లోనూ, విద్యార్థులకు జారి విద్యార్జనలోనూ తోడ్పడు తుంటాయి.

పాఠశాలలేగాక ఇతర ఉన్నత విద్యాసంస్థలలో కూడా ఉత్తమమైన గ్రంథాలయాలు ఉన్నాయి. సోఫియా విశ్వవిద్యాలయానికీ, బల్గేరియన్ విజ్ఞానశాస్త్ర పరిశోధన బోర్డుకుండేవైన గ్రంథాలయాలు ఉన్నాయి.

దేశంలోని వివిధ సంస్థలు, కార్యాలయాలు, విశ్రాంతి స్థలాలు మొదలైన వాటిలో కూడా గ్రంథాలయాలు ఉన్నాయి. ప్రజా ఆరోగ్య శాఖ, రక్షణశాఖ, ఆంతరంగిక వ్యవహారాలశాఖలచేత ఇటువంటి గ్రంథాలయాలు నడుపబడుతున్నాయి.

సినిమా

అల్లా ఒకటిపోదిలే

ఈ చిత్రం మద్రాసులో విడుదల కావస్తుంది. ఆల్బర్ట్‌లో విడుదల కావస్తుంది.

పద్మింగ్ చిత్రాలు

పద్మింగ్ చిత్రాలు, విజయకోట వీరుడు, పతిభక్తి సెన్సార్ చేయబడి విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.

రాఫిలిమ్ సన్నాహాలు

రాఫిలిమ్ సంస్థకానికి మద్రాసు, బొంబాయి, కలకత్తా ప్రాంతీయ కమిటీలు ఈ క్రింది పద్ధతిని అనుసరించుతాయని తెలుస్తోంది. నిర్మాణంలో ఉన్న చిత్రాలకు వైనందిన సన్నివేశాలు క్రింది క్రమంలో ఉంటాయని తెలుస్తోంది.

1. 7-6-57 కి ముందు మొదలు పెట్టి పూర్తి కావచ్చిన చిత్రాలకు ప్రథమంగా సన్నివేశాలు చేస్తారు.

2. పాత నిర్మాతలు: అనగా 7-6-57 నాటికి పూర్వం మూడేళ్ళ నుండి (7-6-54 నుండి) తరువాతగా చిత్రాలను తీస్తున్న స్టూడియో స్వంతదారులైన నిర్మాతలు.

(అ) 7-6-57 నాటికి పూర్వం మూడేళ్ళలో మూడు లేక అంతకన్నా ఎక్కువ చిత్రాలను నిర్మించిన నిర్మాతలు.

(ఇ) 7-6-57 నాటికి పూర్వం మూడేళ్లు వరుసగా చిత్రాలు తయారు చేస్తున్న నిర్మాతలు.

3 1952-57 సంవత్సరాల మధ్య ఒక చిత్రాన్నయినా తయారుచేసి సెన్సార్ చేయబడిన చిత్రకారుల నిర్మాతలు.

4. గతంలో చిత్రాలను నిర్మించకుండా క్రొత్తగా 7-6-57 మందు నిర్మాణం ప్రారంభించినవారు.

5. గతంలో చిత్రాలు తీయక పోయినా క్రొత్త స్టుడియో నిర్మాతలు.

6. గతంలో చిత్రాలు తీయకుండా 7-6-57 తరువాత నిర్మాణం ప్రారంభించిన నిర్మాతలు.

7. గతంలో చిత్రాలుతీసి ఇప్పుడు పనిచేయని కంపెనీల పార్టనర్లు, డైరెక్టర్లు.

8. క్రొత్తవారు.

9. ప్రాంతీయ కమిటీ సలహాపై కేంద్రకమిటీవారు పరిశీలించి ఇవ్వతగ్గ నిర్మాతలని అంగీకరించ బడినవారు.

పైన వివరించిన పద్ధతిలోక్రమాను గతంగా రాఫిల్మ్ సన్నాహాలు చేయాలని నిర్ణయించారు. అయితే 7-6-57 తరువాత చిత్రాలను చురుకుగా నిర్మించి సరియైన నిర్మాణం చిత్రనిర్మాతలు కనిపించినట్లయితే వారికి అదే పద్ధతిలో సన్నాహాలు చేయవలసి వస్తుంది. 1952-57 సంవత్సరాలలో ఒక చిత్రం తీసినవారిని [illegible] ఇవ్వడం కలిగాదని భావించుచున్నారు. దీని వలన గ్రామీణ హైద్రాబాదులో నిర్మాణం సాగించుచున్న నిర్మాతలను, ప్రత్యేకవాదులుగా ఉన్న హైద్రాబాదులోని పరిశ్రమకు ప్రోత్సాహం లేదని భావించుతున్నారు.

కార్తవరాయునిపద

ఈనెల 15 వ తేదీన సెన్సార్ అవుతుంది.

దుర్గాఫిలిమ్స్‌వారి 'పతిభక్తి' కథాసంగ్రహం

ప్రార్థ మిలిటరీలోసామాన్య సైనికుడు. కష్టాలలో ఉన్న అక్క రత్తమ్మను చూడడానికి సెలవుమీద కుర్రాడు బయలుదేరాడు. త్రోవలో మూర్తి అనే మిలిటరీ ఆఫీసరుకు మిత్రుడవాడు.

కాని అకస్మాత్తుగా సెలవు రద్దు కావటంవలన పార్థ మదరాసు చేరకుండానే వెనక్కు వెళ్ళిపోవలసి వచ్చింది. తాను తెచ్చిన డబ్బు మూర్తికి ఇచ్చి తన సోదరికి అందచేయమని కోరాడు.

మూర్తి పొరపాటున అడ్రస్ కాగితం పోగొట్టుకున్నాడు. రత్తమ్మ ఇంటిని వెదుకుతూ, ఆమె కూతురి రాజీని కలుసుకొన్నాడు. రాజీ పార్థ మేనగోడలని మూర్తికి తెలియదు. వారిరువురు ప్రేమించుకొన్నారు.

మూర్తి తండ్రి తన బాకీ క్రింద రత్తమ్మ ఇంటిని జప్తుచేశాడు. దిగులుతో రత్తమ్మ మరణించింది.

తండ్రి అభీష్టానికి విరుద్ధంగా మూర్తి రాజీని వివాహం చేసుకొన్నాడు. రాజీ గర్భవతి అయింది. ఇంతలో మూర్తి తిరిగి మిలిటరీకి వెళ్లవలసివచ్చింది.

అదనుకోసం వేచివున్న మూర్తి తండ్రి మూర్తి బట్టలను పార్శిలుచేసి రాజీకి పంపించాడు. మూర్తి మరణించాడని నమ్మి రాజీ ఇల్లు విడిచి వెళ్ళిపోతుంది.

ఇల్లు జప్తు చేయబడిందని, తాను పంపినడబ్బు చేరలేదని తెలుసుకొని పార్థ మిలిటరీనుండి పారిపోయి వచ్చాడు. అక్క చనిపోయిందని, రాజీ జాడ తెలియడంలేదని తెలుసుకొన్నాడు. రాజీని వెదుకుతూండగా పారిజాతం అనే అమ్మాయితో పరిచయం ఏర్పడింది. పార్థ పారిజాతం వద్ద ఉన్న రిక్షా త్రొక్కుతూ అక్కడే ఉండిపోయాడు.

తిరుగుతూ, తిరుగుతూ రాజీ పారిజాతం ఇంటివద్ద మూర్ఛపడిపోతుంది. పార్థ, రాజీలకు తమ బంధుత్వము తెలియదు. కష్టకాలంలో ఉన్నదనే జాలితో, పారిజాతం, పార్థ ఆమెకు ఆశ్రయమిచ్చారు. రాజీకి కొడుకు పుట్టాడు. రాజీ తన మేనగోడలని తెలుసుకొన్నాడు.

ఇంతలో మూర్తి మిలిటరీ నుండి తిరిగి వచ్చాడు. రాజీ ప్రసవించగానే శిశువుతో సహా కెంటనే చనిపోయిందని మూర్తి తండ్రి తనతో అబద్ధంచెప్పి, తన బావమరదికూతురు నళినితో అతనిపెళ్ళి ఏర్పాట్లుచేశాడు

ఇది విన్న పార్థ మూర్తిని చంపుతానని బెదిరించేశాడు. దారిలో రాజీ అడ్డుపడి తన భర్తను చంపటానికి వీలు లేదని బ్రతిమాలుతుంది. మూర్తి తన భార్య రాజీ, పార్థ మేనగోడలని తెలుసుకొని క్షమించమని కోరతాడు. తన తండ్రి చేసిన ఘోరకృత్యాన్ని అర్థంచేసుకొంటాడు. రాజీని తిరిగిస్వీకరించుతాడు.

విశాఖపురం గ్రామ యాదవులు శ్రీ సాంబయిన వైదేహల్లిగారి అధ్యక్షతను సమావేశమై నూతన కార్యవర్గమును ఎన్నుకొన్నారు.

మినర్వా మూవిటోన్‌వారి 'టైలర్' హిందీ చిత్రంలో సాహ్రా కపూర్, జైసీ ఇరానీ

తారక మంత్రం!

(3 వ పేజీ తరువాయి)

"డబ్బు లేదంటావేం?" అని తన కార్యక్రమముకూడ ఖండించాడు ఆ వాడు.

"డబ్బు లేకపోవడమేమిట్రా - ఉరుకుబట్టి, కాలం తిన్నగా నడుస్తోందా" అన్నాడు గోవిందయ్య.

"అంటే బాబు, రిక్షాలోళ్ళ కోసం కుదిరినాడు. మాసోటికాడ కూడు ఆడుపోగొడితే, ఆడినోటికాడ కూడు దేవుడు పోగొట్టాడు"

"ఏం జరిగింది?"

"ఏం జరగడం మేంటండి! - అల్లరోళ్ళకోసం టక్కునకుదిరింది. రిక్షాలో ఒక పిల్లకాంటె ఎక్కువ ఎక్కించుకోగూడదన్నారు ... జాంతో, మాకు కాస్త తిండి కరువయ్యింది"

"అట్టాగా - అందరు సమానులే కదట్రా మరి."

"అవును బాబూ — అయినా చూడండి, అల్లారుకుంటున్నారా? అట్టా అనడం అన్యాయం — నోటికాడ కూడుపోద్దా అని, ఇవాల అందరూ సమ్మెచేసి, చెప్పుకుంటానికి పోయారండి."

"అదా అసలుసంగతి" అని తల వంకించాడు గోవిందయ్య.

"అయ్యోరూ, అల్లతో మాకు పెద్ద పెడ్డపిర్కొచ్చిందండి- మాకూ, అల్లకూ ఒకతూరి అయ్యేదేనండి గొడవ...అవునుగాని బాబూ ఈ సంగతి నిజమో కాదో చెప్పండి. ఈ రిక్షా లసలు తీసేత్తారంటగా తీసేత్తే మా కతి యిరగడైపోద్ది" అన్నాడు బండివాడు.

"అవునట - పూర్వంలా, ఈ రోజుల్లోకూడ, మనిషిని మనిషి మోయడమేమిట్రా...? అది 'మనిషి' అన్న పదానికే అవమానం" అన్నాడు గోవిందయ్య.

"అవునండి అదీ నిజమే"

తీవ్రంగా ఆలోచిస్తే, జీవితాన్ని అర్థంచేసుకోవడం బహు దుస్తరం. పరిశీలించిచూస్తే భయంకరంగానూ, అయోమయంగానూ కన్పిస్తుంది. ఈ భీకర వలయంనుండి బయటపడే దారసే దనలుంటా అన్న ప్రశ్నకు సమాధానం దొరకనట్లు కన్పిస్తుంది మార్గం లేకేం? ఆ మార్గాలే దొరక్కపోతే, యీ సరికి మానవజాతి నశించిపోయేదేమో కూడా...ఒకటిమాత్రం నిజం అనిపిస్తుంది. మనం ఎంత ముందడుగు వేస్తున్నామో, యీసమాజంలోఅన్ని చిక్కులు, సమాజ పరిధి, జీవిత పరిధి పెరుగుతూ నేవుంది. 'రేపు' మీద నైనా మానవుడు విశ్వాసం కోల్పోలేదు.

అది మానవునకు, ప్రకృతితో పోరాడడం ఒక్క సమస్య - కాని నేటి మానవునకు, ప్రకృతితో పోరాడుతూనే, సమాజంతో కూడ పోరాడవలసి వచ్చింది. మన సమాజంలో, ప్రతి అడుగునా, మనకు కన్పించేది ప్రతి అడుగునా బ్రతికేందుకు పోటీ - మనచేతను ఇంకా కుదిరినదు కావాలని, ప్రయత్నం...పొట్ట నింపుకోవాలని ప్రయత్నం ... ఈ ప్రయత్నంలో సమాజంలోఒక్క వ్యక్తికీ, మరొక వ్యక్తికీ పోటీ...ఆపోటీలోనే మంచి, చెడులనేవి ఎక్కడికో ఎగిరిపోతాయి. ఉన్నత అంతస్థులో ఉన్నవాడు,ఉన్నతంగా వంచనచేస్తే,కోట్లు సంపాయించుకోగలడు. పైపెచ్చు ఉదాత్తుడనని అనిపించుకోగలడు. చిన్నవాడు, వంచనచేస్తే నష్టంగా నలుగురికి కన్పిస్తుంది. నలుగురితోనూ చీవాట్లు తింటాడు.

చూడండి మరి! సమాజమంతా వైవిధ్యమయం. అంతా అవ్యవస్థగోచరంగా కన్పిస్తుంది మొదట్లో - కాని నిశితంగా చూస్తే అర్థంచేసుకోగలం - పరిష్కరించుకోగలం. ప్రకృతిని జయించగలుగుతూవున్న మానవుడు, తన సమస్యలను పరిష్కరించుకోలేడంటారా? అని తన కార్యక్రమముకూడ ఖండించాడు.

"ఏమిటి ఈ ... ప్రతి అడుగునా ఆటంకాలు ... ప్రతి అడుగునా ఆటంకాలు. హుళా, ఇదంతా స్వల్ప విషయాలని ఉదాత్తులంటే అంటారేమోగాని, అది ప్రత్యక్షసత్యం - బండి తోలుకుంటానికి లైసెన్సు, బిల్లా తోళ్ళడానికి లైసెన్సు - ప్రతిదానికీ లైసెన్సు - ఇదంతా సంఘం పట్టిస్తాంగా ఉండడంలోనేమో నంటారా! కావచ్చు. కాని సంఘం కుదేరకూడ, సంఘంలో భాగస్థులుగా ఉండే ప్రతివాడికీ తిండి చూపవలసిన బాధ్యత ఉండిగా మరి! లైసెన్సు లేనివాడికి, ఉన్నవాడికి పోటీ. అర్థరూపాయి దర్జరపోటీ. ఈ కూటి కోసం పోటీని, యజమాని ఉపయోగించుకుని, హాకాగా కూలిస్తానంటాడు. జట్కాకూ, రిక్షాకూ, కంటెద్దు బండికీ, తోపుడు బండికీ, లారీకీ, కంటెద్దు బండికీ, యంత్రానికీ, చేతివృత్తికి అంతాపోటీ, వైభవ్యం ... వైరుధ్యం, వైరుధ్యం, అంతా వైరుధ్యం. దీన్ని పరిశీలించకుండానే, ఉదాత్తంగా ఆలోచిస్తున్నామని గొప్పలు చెప్పుకుని, ఆత్మవంచన చేసుకుంటూ ఏదేదో తప్పుకు అర్థంకాని మాటల్లో, మాట్లాడుతారు ఇదంతా ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే, 'మానవత్వ గౌరవం' కోసం తీసుకునేదర్శ ఆలేవి పాట్టకొట్టకుండా ఉన్నపుడే, అది సరైనదర్శ, ఉపయోగకరమైన దర్శ అవుతుంది. లేదా అంటే మరొక బ్రతుకు దెరువు చూపకుండా ఎట్టాగో బ్రతుకు అని చెప్పేవారికి, ఎట్టాగో బ్రతికేవాడు, సంఘంకోసం బలికావలసిన పనిలేదు నిజానికి.

బహుశా పెద్దలకు పెద్ద విషయాలే కాని, ఇట్టాంటి అల్ప సమస్యలు పట్టవు కాబోలు - బహుశా ఈ సమస్యలు, అసాధారిక అలగాజాతికే కాబోలు మరి వారి దృష్టిలో - అవునుమరి! ఒకవేళ వారికి పనిచూపే బాధ్యత తీసుకుంటే, అలగా జనానికి ఆశలు చిగురించవచ్చు - ఆశలు చిగిర్చి వృక్షం కావచ్చు - ఆ సత్యం బహుశా పెద్దలకు తెలిసే ఉంటుంది- అందుకేనేమో ఆశలు చూపడంలోనే అగ్రస్థానం వహించారు!

అదిగో ఘంటీబద్ద ఏదో గలభా జరుగుతోంది...మీరేమైనా అనండి. అక్కడ మాత్రం గలభా జరుగుతోంది ... అల్ప విషయాల కోసం అసాధారిక వ్యవహార మంటారో, లేదూ, అందులోనూ తెలుసుకోవలసిన సత్యముందనుకుంటారో, లేదో, అది మీ యిష్టం—మన యిష్టాయిష్టాలతో నిమిత్తం లేదక్కడ.

ఇద్దరు ప్రయాణీకులు. రిక్షావాణ్ణి బండికడతానా అని అడిగారు. రిక్షావాడుకడతానన్నాడు. అర్థరూపాయి బాడుగ కుదిరింది. ఇద్దరూ రిక్షాలో ఎక్కారు.

ఈసంగతి దగ్గరలో నేఉన్న జట్కావాళ్ళు విన్నారు. గోవిందయ్యకు జట్కాకట్టిన బండివాడు పరుగుగా ముందువెళ్ళి, ఇద్దరిని ఎక్కించుకున్న రిక్షావాణ్ణి ఆపి

"ఒక్కడికంటె ఎక్కువఎక్కించుకోడానికి ఈల్లేదుగదా. ఎందుకెక్కించావురా? అల్లని దించేయ" అన్నాడు బండివాడు.

"పోరా నువ్వెవడవ్ అడగడానికి నా యిష్టం - నీ బాబుగాడితో చెప్పుకో" అన్నాడు రిక్షావాడు.

"అరె! నాయాల! బాబూ గీబూ ఎత్తావంటే గోబ గుయ్యుమంటది జాగ్రత్త" అన్నాడు బండివాడు.

బళ్ళవాళ్ళు బండివాణ్ణి, రిక్షావాడు రిక్షావాణ్ణి సమర్థించారు. బూతుల్లోకిదిగింది వ్యవహారం' ఇదంతా మన కెందుకని ప్రయాణీకులు జారుకున్నారు బూతులుపోయి చేతులు చెలరేగి కిలిసినయ్. ఇరుమ్మ, సోడాబుడ్లు ... అనుకోకుండా సంఘటన జరిగిపోయింది ముగ్ధులు స్వప్నాలేకుండా పడిపోయారు. మీకాలావాళ్ళు ళ్ళకు బుద్ధిచెప్పాను

ఈ ఘటీ గోవిందయ్య మేడకు సమీపంలోనే. మేడమీద నిల్చుని, కాట్లకుక్కల్లా పోట్టాడుకున్న వారిని చూచాడు. ఆనందించుకున్నాడు. 'అల్పులు అజాగ్రతం కొట్టుకుంటున్నారు' అనుకున్నాడు. ఇంతలో కిటకిటగా "ఫ్లాష్! ఫ్లాష్!" అని నవ్వు వినపించింది ఎందుకు నవ్వుతున్నావట్రా, గోవిందయ్య చూశాడు ఆ వ్యక్తిపై ఆ వ్యక్తిఎవరో కాదు, తను ఇనుపపెట్టెలో బంధించిన "లక్ష్మి."

గోవిందయ్యకు చెవిలో వారక మంత్రా న్నుపదేశించినట్లు "అల్పులనుకోవాల్సింతా ఏ మైతేనే నీ అధికారం, పెత్తనం కాత్త కున్నా, తెలిసిందా విధజంను పాలించు." అని చెవిలో గొణిగింది.

గోవిందయ్య ముఖంపై నవ్వు తాండవమాడింది. 'లక్ష్మి'ని మరొకసారి గాఢంగా కౌగలించుకొని, నమస్కారం చేశాడు

పోలీసులు, పడిపోయిన మార్గానని, మరో యిద్దరిని జైల్లో పెట్టాడు. ఇందులో ఒక్కడికీ కనీసం పొంత బండికూడా లేదు.

స్వీకారం

1958 ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమతాల గరిష్టపరిమితి బిల్లు - దానిపై వివరణ

రచన: శ్రీ చిలపాని వాసుదేవరావు
వెల: 50 నయాపైసలు

●

కాలతీరిన యోధుడు
మొదటిభాగం: వెల: 3-25
రెండ